మరాఠీ మంటలు



ఆర్‌ఎస్‌ఎస్ నేత భయ్యాజీ వ్యాఖ్యలపై భగ్గుమన్న మరాఠాలు

రాజద్రోహం కేసు పెట్టాలి: ఉద్ధవ్ › 7

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

శుక్రవారం FRIDAY 7.3.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 251 ‖ వెల (Price) రూ.6.50

అష్టమి

శుక్రవారం, సూర్యోదయం: 6-30, సూర్యాస్తమయం: 6-24. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం శుక్ల పక్షం తిథి: అష్టమి ఉదయం 9-19 వరకు, తదుపరి నవమి. నక్షత్రం: మృగశిర రాత్రి 11-32 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: ఉదయం 10-58 నుంచి పగలు 12-27 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-53 నుంచి ఉదయం 9-41 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-50 నుంచి పగలు 1-38 వరకు. అమృతకాలం: పగలు 2-56 నుంచి సాయంత్రం 4-29 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# రైతు ఏడ్చిన రాజ్యం



శ్రీరాంసాగర్ ప్రాజెక్టు దాపునే ఉన్నా జగిత్యాల జిల్లాలో సాగునీరందక పంటలు ఎండుతున్నాయి. పచ్చని పంటలకు ఆలవాలమైన సారంగాపూర్ మండలం పోతారం నాయకపుగూడెంలో ఇప్పుడు దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయి. ఎస్సారెస్పీ నీళ్లు హన్మంతరావు కుంటకు చేరితే.. వందల ఎకరాలు సస్యశ్యామలం అయ్యేవి. భూగర్భజలాలూ పెరిగి బావులు, బోర్లలో నీళ్లు సమృద్ధిగా ఉండేవి. గత రెండు సీజన్లుగా ఎస్సారెస్పీ జలాలు హన్మంతరావు కుంటలోకి చేరకపోవడంతో యాసంగిలో బోర్లు, బావులు అడుగంటిపోయాయి. 'ఎకరమున్నర పొలంలో వరి పెట్టిన. ఎస్సారెస్పీ నీళ్లొచ్చి కుంట నిండుతది, బావిల నీళ్లు పెరుగతయని ఆశపడ్డం. కానీ ఈ యేడు కూడా నీళ్లు రాలె. నీరందక కండ్లముందే పంటంతా ఎండిపోయింది. ఇప్పుడు నాకు దిక్కెవరు? ఆదుకునేటోళ్లు ఎవరు' అంటూ రైతు భూమారెడ్డి ఎండిన తన పంటను చూపిస్తూ కన్నీరుమున్నీరయ్యాడు. - సారంగాపూర్ (జగిత్యాల జిల్లా)

- రాష్ట్రంలో సాగు సంక్షోభం.. కన్నీటి సేద్యం
- నీళ్లడిగినా పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం
- ప్రాజెక్టుల పరిధిలో ఎండుతున్న పంటలు
- శ్రీరాంసాగర్ ప్రాజెక్టు దిగువన నీటి గోస
- గడ్డెన్నవాగు కింద యాసంగి ప్రశ్నార్థకం
- వెంగళరావు ప్రాజెక్టు కిందా దుర్భిక్షమే
- ఇరుకుల్లవాగు వట్టిపోయి రైతుల గగ్గోలు
- నారాయణపూర్ రిజర్వాయర్ కిందనే
- ఉన్నా పదేండ్లలో తొలిసారి నీటి కటకట
- రైతు కండ్లముందే ఎండుతున్న పంటలు

## దేవుడు పోయి.. దయ్యం వచ్చింది!



'దేవుడు పోయి.. దయ్యం వచ్చినట్టయ్యింది! మేం సచ్చినమా? బతికినమా? అని కనీసం సూత్తలేరు. మా ఎమ్మెల్యే ఎవరో గూడ తెల్వదు. ఆయనను (కేసీఆర్) యాది చేసుకుంట ఇట్ల బతుకుతున్నం..' అని వరంగల్ జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన ఓ మహిళా రైతు ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చాక రైతన్నల పరిస్థితి ఆగమైంది. ఓ వైపు రైతుబంధు › 11వ పేజీలో

## పురుగుమందు తాగిన రైతు దంపతులు

- అప్పులబాధ భరించలేక అఘాయిత్యం
- భర్త మృతి..భార్య పరిస్థితి విషమం
- రుణమాఫీ కాక పెరిగిన అప్పులు › 10
- ఆదిలాబాద్ జిల్లా వడూర్‌లో విషాదం

**ఇప్పటికి రాలిన మట్టిపూలు- 442**

## అన్నదాత బలవన్మరణం

**దిగుబడులు రాక.. రుణభారం › 10**


**మనస్తాపంతో పురుగుల మందు తాగిన ముత్తన్నపేట రైతు**




భూసేకరణపై హైకోర్టు స్టే విధిస్తూ ఉత్తర్వులు వెలువరించిన నేపథ్యంలో లగచర్ల పారిశ్రామిక కారిడార్ పరిధిలోని రోటిబండతండాలో రైతుల సంబురాలు

# లగచర్ల తొలి గెలుపు

- లగచర్ల, హకీంపేట భూసేకరణపై స్టే విధిస్తూ హైకోర్టు ఉత్తర్వులు
- అంత 'అత్యవసరం' ఏమిటంటూ ప్రభుత్వాన్ని నిలదీసిన ధర్మాసనం
- రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ
- రేవంత్ సర్కారుకు భారీ ఎదురుదెబ్బ
- రైతుల వైపే నిలిచిన న్యాయస్థానం



హైదరాబాద్, మార్చి 6 (నమస్తే తెలంగాణ): లగచర్లలో పచ్చని భూములను చెరబట్టాలని చూసిన రాష్ట్ర ప్రభుత్వానికి భారీ ఎదురుదెబ్బ తగిలింది. పేద రైతులకు భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వం.. దాష్టీకానికి పాల్పడగా, బాధితులకు న్యాయస్థానం అండగా నిలిచింది. 'మా భూములు మాకేనంటూ..' ప్రభుత్వంపై తిరగబడ్డ రైతులపక్షాన న్యాయం ఉన్నదంటూ ధర్మాసనం తీర్పునిచ్చింది. లగచర్ల, హకీంపేటలో భూసేకరణను నిలిపివేస్తూ గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అత్యవసరంగా భూములు సేకరించాల్సిన అవసరం ఏమొచ్చిందంటూ ప్రభుత్వాన్ని నిలదీసింది. తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు ఎట్టి పరిస్థితుల్లోనూ భూసేకరణ కొనసాగించవద్దని ఆదేశించింది. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేటలో 351.10 ఎకరాలు, › 2వ పేజీలో

# బీసీ కోటాపై తీర్మానం!

## ఎస్సీ వర్గీకరణపై సమగ్ర చట్టం.. క్యాబినెట్ నిర్ణయం

- **స్థానిక సంస్థలు, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్**
- **అసెంబ్లీలో రెండు వేర్వేరు తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదిస్తాం**
- **ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్యన 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ**
- **అందుకోసం డెవలప్‌మెంట్ అథారిటీ.. 90 పోస్టులు మంజూరు**
- **11 జిల్లాలకు హెచ్ఎండీఏ విస్తరణ.. మహిళా శక్తి పాలసీకి ఆమోదం**
- **టీటీడీ తరహాలో యాదగిరి లక్ష్మీనర్సింహస్వామి బోర్డు ఏర్పాటు**
- **క్యాబినెట్ నిర్ణయాలు.. మంత్రులు పొంగులేటి, పొన్నం వెల్లడి**



హైదరాబాద్, మార్చి 6 (నమస్తే తెలంగాణ): బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుపై అసెంబ్లీలో తీర్మానం చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఎస్సీల వర్గీకరణపై ముసాయిదా బిల్లుకు ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. క్యాబినెట్ నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ మీడియాకు వెల్లడించారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలతోపాటు విద్యా, ఉద్యోగాల్లో 42% రిజర్వేషన్ల అమలుకు రెండు వేర్వేరు తీర్మానాలు ప్రవేశపెట్టి అసెంబ్లీలో ఆమోదిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇక ఎస్సీ వర్గీకరణపై చట్టం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి న్యాయపరమైన చిక్కులూ రాకుండా రాబోయే అసెంబ్లీలో చట్టం తేవాలని నిర్ణయించామని, ఆ మేరకు › 11వ పేజీలో

## సీఎం వర్సెస్ మంత్రులు

- కొడంగల్ లిఫ్ట్ అంచనా వ్యయం పెంపుపై క్యాబినెట్‌లో వాడీవేడి చర్చ
- సీఎం ప్రతిపాదనకు నీళ్ల మంత్రి నో
- మిగిలిన ప్రాజెక్టులు ఎండబెట్టి ఒక్క దానికే నిధులెలా ఇస్తామన్న మంత్రులు

హైదరాబాద్, మార్చి7 (హైదరాబాద్): సాగునీటి ప్రాజెక్టుల అంచనాల పెంపుపై క్యాబినెట్ సమావేశంలో తీవ్ర వాగ్వాదం జరిగినట్టు విశ్వసనీయంగా తెలిసింది. గురువారం సచివాలయంలో ఆరు గంటలపాటు సాగిన క్యాబినెట్ భేటీలో సాగునీటి ప్రాజెక్టుల అంచనా వ్యయం పెంపు, రన్నింగ్ ప్రాజెక్టుల నిర్వహణ వ్యయంపై ఎక్కువ సమయం చర్చ జరిగినట్టు › 11వ పేజీలో

## 38వసారి..! నేడు ఢిల్లీకి సీఎం

**ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారుపై చర్చించేందుకు › 11**

## రేవంత్ వచ్చారు.. ఓడించారు!

- ముఖ్యమంత్రి పర్యటనకు ముందు జోష్ మీద నరేందర్‌రెడ్డి
- సీఎం ప్రచారం తరువాతే ఎమ్మెల్సీ ఫలితం తారుమారు
- కాంగ్రెస్ మంచి చేస్తేనే ఓటు వేయాలనడం కొంపముంచింది
- నరేందర్‌రెడ్డి ఓటమిపై ఆయన అనుచరుల మండిపాటు


## పొంగులేటి ముక్తసరి

**పూర్తిగా సైలెంట్ అయిపోయిన రెవెన్యూ మంత్రి › 11**

## ఆటోడ్రైవర్ ఆత్మహత్య

**ఆటో నడువక.. అప్పులు తీర్చలేక బలవన్మరణం › 12**

**ఆదిలాబాద్ జిల్లాలో విషాదం**



## భారతీయుల పిల్లలకు బహిష్కరణ ముప్పు!

**21 ఏండ్లు దాటిన డిపెండెంట్లు వెళ్లవలసిందే**

**అమెరికాను వీడాల్సిన స్థితిలో లక్షకుపైగా యువత › 7**

**ట్రంప్ విధానాలతో అగమ్యగోచరంగా భవిష్యత్తు**

# ప్రమాదమని తెలిసీ!

## ఎస్ఎల్‌బీసీపై హెచ్చరికలను పెడచెవిన పెట్టిన సర్కారు

- 2020లోనే టన్నెల్ ప్రాంతం డేంజర్ జోన్‌గా గుర్తింపు
- సొరంగంలోని 13.9 కి.మీ. ప్రాంతంలో నేల బలహీనం
- దృఢత్వం లేదని హెచ్చరించిన అంబర్గ్‌టెక్ ఏజీ సంస్థ
- నీటి ఊట ఉన్నదని తేల్చిన సిస్మిక్ అంచనా నివేదిక
- ఐదేండ్ల నాటి హెచ్చరికల్ని బేఖాతరు చేసిన సర్కార్
- నివేదికను తొక్కిపెట్టి సొరంగం పనుల కొనసాగింపు

హైదరాబాద్, మార్చి 6 (నమస్తే తెలంగాణ): ఎస్ఎల్‌బీసీ టన్నెల్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం 8 మంది కార్మికుల ప్రాణాలను బలితీసుకున్నదా? గతంలో టన్నెల్‌లో 'ప్రమాదకర జోన్' గుర్తించామని కాంట్రాక్టు సంస్థ చెప్పినా సర్కారు పెడచెవిన పెట్టిందా? టన్నెల్ రాళ్లలో పటుత్వం తగ్గిందని.. కూలే ప్రమాదం ఉందని చెప్పినా ప్రభుత్వం మొండిగా ప్రాజెక్టు పనులను చేపట్టిందా? 'ప్రమాదకర జోన్' వద్ద భారీ నీటి ఊట ఉన్నదని చెప్పినా పట్టించుకోలేదా? అంటే అవుననే సమాధానం వస్తున్నది. 2020లో టన్నెల్‌లోని స్థితిగతులను సర్వే చేసే అంబర్గ్ టెక్ ఏజీ అనే సంస్థ ఈ ప్రాజెక్టుకు సంబంధించి 'సిస్మిక్ అంచనా నివేదిక'ను తయారు చేసింది. ఈ నివేదిక ప్రకారం.. టన్నెల్ ప్రారంభమయ్యే ప్రదేశం నుంచి సరిగ్గా 13.88 కి.మీ., 13.91 కి.మీ వద్ద ప్రమాదకర జోన్ ఉన్నట్టు గుర్తించింది. ఆ ప్రాంతంలోని రాళ్లలో దృఢత్వం తగ్గినట్టు తేల్చింది. దీంతో పాటు సదరు జోన్‌లో నీటి ఊట ఉన్నట్టు నివేదికలో స్పష్టం › 11వ పేజీలో



## సొరంగంలోకి కేడవర్ డాగ్స్

- రెస్క్యూ ఆపరేషన్‌కు కేరళ నుంచి తరలింపు
- దోమలపెంటకు కేంద్ర హోంశాఖ బృందం
- ఇంకా తెలియని 8 మంది కార్మికుల జాడ
- సంక్లిష్టంగా మారిన సహాయచర్యలు › 11



## ఇంటర్ పేపర్ లీక్?

- ఫోన్‌లో ఫొటోతీసి పంపారని అనుమానం
- పరీక్షా కేంద్రానికి వచ్చిన నిర్మల్ ఏఎస్పీ
- సిబ్బంది, స్క్వాడ్ మొబైల్స్ స్వాధీనం
- విచారణ కోసం ఠాణాకు తరలింపు

కడెం, మార్చి 6 : నిర్మల్ జిల్లా కడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ప్రశ్నాపత్రాన్ని ఫొటోలు తీసి బయటకు పంపి జవాబులు తయారు చేయించి కొంతమంది విద్యార్థులకు అందించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. కడెం ఇన్‌చార్జి ఎస్ఐ శంకర్, ఖానాపూర్ సీఐ సైదారావు పరీక్షాకేంద్రానికి చేరుకుని.. నిర్మల్ ఏఎస్పీ రాజేశ్‌మీనాకు సమాచారం ఇచ్చారు. వెంటనే › 9వ పేజీలో

# కేసీఆర్ 'టాస్క్'.. సూపర్ హిట్

- ఉపాధి లక్ష్యంగా తెలంగాణ స్కిల్-నాలెడ్జ్ అకాడమీ ఏర్పాటు
- పారిశ్రామిక అవసరాలు తీర్చేందుకు 2014లో అంకురార్పణ
- అధికారంలోకి రాగానే ప్రారంభించిన కేసీఆర్ ప్రభుత్వం
- పదేండ్ల వ్యవధిలో 9.84 లక్షల మందికి ప్రయోజనం
- పాలసీ రిపోర్ట్‌లో ప్రశంసలు కురిపించిన నీతి ఆయోగ్
- కేసీఆర్ ప్రభుత్వ దార్శనికతకు ఇదే నిదర్శనం: కేటీఆర్

### 'టాస్క్' సక్సెస్



**9.84 లక్షలు** నైపుణ్యం సాధించిన విద్యార్థులు

**35,000** ఉద్యోగాలు పొందిన వారు

**18,650** శిక్షణ పొందిన అధ్యాపకులు

**761** లబ్ధి పొందిన కాలేజీలు

**80** ఒప్పందం చేసుకున్న పరిశ్రమలు

హైదరాబాద్, మార్చి 6 (నమస్తే తెలంగాణ): ప్రత్యేక రాష్ట్రంలో తెలంగాణ బిడ్డలకు నైపుణ్యాలు పెంపొందించి, తద్వారా ఉపాధికి బాటలు వేయాలని రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భావించారు. అప్పుడే వారి భవిష్యత్తు తరాలు బాగుంటాయని సంకల్పించారు. ఈ క్రమంలోనే 2014లో అధికారంలోకి వచ్చీరాగానే అప్పటి బీఆర్ఎస్ సర్కారు తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్)ను లాభాపేక్షలేకుండా ప్రారంభించింది. ఇప్పుడు ఆ టాస్క్‌కు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించింది. పదేండ్ల కేసీఆర్ పాలనలో టాస్క్ కారణంగా లక్షలమంది యువతీ, యువకులకు ప్రయోజనం చేకూరిందని మేధోసంస్థ నీతిఆయోగ్ ప్రత్యేకంగా ప్రశంసల వర్షం కురిపించింది. ఈ మేరకు 'ఎక్స్‌పాండింగ్ క్వాలిటీ హయ్యర్ ఎడ్యుకేషన్ థ్రూ స్టేట్స్ అండ్ స్టేట్ పబ్లిక్ యూనివర్సిటీస్' పేరిట విడుదల చేసిన › 2వ పేజీలో






# జీహెచ్ఎంసీలో అటకెక్కిన టీడీఆర్

- కమిషనర్ చుట్టూ బాధితుల ప్రదక్షిణలు
- గత ప్రభుత్వంలో ఆదర్శంగా నిలిచిన టీడీఆర్ సర్టిఫికెట్లు

హైదరాబాద్ సిటీబ్యూరో, మార్చి 6 (నమస్తే తెలంగాణ): జీహెచ్ఎంసీలో నాలా విస్తరణ, ఎస్ఆర్‌డీపీ, ఎస్ఎన్‌డీపీ, రహదారుల విస్తరణ తదితర ప్రాజెక్టులకు అవసరమైన భూమి, ఆస్తుల సేకరణలో నష్టపరిహారంగా నగదు చెల్లింపులకు బదులుగా ప్రవేశపెట్టిన టీడీఆర్ (ట్రాన్స్‌ఫర్ ఆఫ్ డెవలప్‌మెంట్ రైట్స్) సర్టిఫికెట్ల జారీ నిలిచిపోయింది. గడిచిన కొన్ని నెలలుగా టీడీఆర్‌లు ఇవ్వడంలో కమిషనర్ ఆసక్తి చూపడం లేదు. ముఖ్యంగా వాటర్‌బాడీలో ఉన్న టీడీఆర్ దరఖాస్తులు కమిషనర్ వరకు వెళ్లకుండా సంబంధిత అధికారుల వద్దనే పెండింగ్‌లో పెట్టారు. ఫలితంగా వందల కోట్ల విలువైన టీడీఆర్‌లు నిలిచిపోయి నిర్మాణరంగంపై తీవ్ర ప్రభావం పడుతున్నది. కొత్తగా లేవు-ఉన్న వాటికి విపరీతమైన డిమాండ్‌అభివృద్ధి పనులకు, ప్రైవేట్ వ్యక్తుల నుంచి భూమిని సేకరించి, నగదు పరిహారానికి ప్రత్యామ్నాయంగా › 12వ పేజీలో

## ఇసుకే బంగారం!

- నెలరోజులైనా దిగిరాని ధరలు
- బెడిసికొడుతున్న కొత్త విధానం › 12
- 2 వేలు దాటిన టన్ను ఇసుక
- నిర్మాణరంగంపై తీవ్ర ప్రభావం